**Email** **Ramchander Vyasabhattu**

**ARR PUBLIC HEARING APPLICATION**

**From :** ssrsastrypraja@gmail.com Sat, Oct 12, 2024 01:10 AM
**Subject :** ARR PUBLIC HEARING APPLICATION 2 attachments
**To :** Ramchander Vyasabhattu <secy@tserc.gov.in>

**ERC letter.pdf**
35 KB

**SSR SASTRY AADHAR UPDATED 1-1.pdf**
1 MB

Email

కార్యదర్శి గారికి,
తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి
సర్వే నెంబర్ – 145, విద్యుత్ నియంత్రణ్ భవన్
కళ్యాణ్‌నగర్, జీఎస్టీ కాలనీ, హైదరాబాద్

**తేదీ :**11.10.2024
హైదరాబాదు

**విషయం :-** తెలంగాణ రాష్ట్ర ఉత్తర, దక్షిణ ప్రాంతాల విద్యుత్ పంపిణీ సంస్థల 2024–25 ఆర్థిక సంవత్సర వార్షిక ఆదాయ వ్యయాల ప్రతిపాదనలపై సలహాలు, సూచనలు, అభ్యంతరాలు, బహిరంగ విచారణలో పాల్గొనేందుకై అభ్యర్థన.

**ఆర్యా!**

విద్యుత్ చార్జీల నిర్ధారణ, సవరణ, విధింపునకు పలు అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది. అలాగే అంతర్గత సామర్థ్యాన్ని పెంచుకుంటే, నిర్వహణ వ్యయం తగ్గి యూనిట్ చార్జీలను మరింత తగ్గించవచ్చు. కానీ ప్రతి ఏటా కరెంటు చార్జీలను పెంచుతూ ఉన్నారే తప్ప, ఏనాడూ ఒక్క పైసా కూడా తగ్గించిన దాఖలాలు లేవు. ప్రభుత్వాలు తీసుకొనే అసంబంధ్ద నిర్ణయాలను డిస్కంలు అమలు చేస్తూ, నష్టాలపాలవుతున్నాయి. దానికి కారణాలు డిస్కంల ఉన్నతాధికారులకు తెలిసినా, వాటిపై నిర్మోహమాటంగా, చట్ట ప్రకారం వ్యవహరించడంలో విఫలం అవుతున్నారు. 2014 జూన్ నుంచి 2023 నవంబర్ వరకు వినియోగదారులకు 24 గంటల విద్యుత్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం అధిక ధరలకు కరెంటును కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఈఆర్సీకి సకాలంలో ఏఆర్ఆర్‌లు కూడా సమర్పించలేదు. విద్యుత్ చట్టాలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా డిస్కంలు వ్యవహరించిన విషయం మీకు తెలిసిందే. పై కాలవ్యవధిలో ఈఆర్సీ కూడా డిస్కంలను గాడిలో పెట్టేందుకు తూతూ మంత్రంగా ప్రయత్నాలు చేసిందే తప్ప, ఎక్కడా వాటిని శాసించే పద్ధతిలో వ్యవహరించలేదు. ఈ విషయాలన్నీ తమకు తెలియనివి కావు. తాజాగా డిస్కంల 2024–25 ఆర్థిక సంవత్సర వార్షిక ఆదాయ వ్యయాల ప్రతిపాదనల్లో చార్జీల పెంపును కోరాయి. వాటిని అనుమతించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. డిస్కంలకు అతిపెద్ద డిఫాల్టరుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి. వాటి నుంచి కరెంటు బిల్లులు వసూలు చేయకుండా కేవలం బిల్లులు కడుతున్న సామాన్య వినియోగదారుల నుంచే అధిక మొత్తంలో వసూళ్లు చేస్తున్నారు. ఇది సరైంది కాదు. ఏఆర్ఆర్‌లు, ఇతర ప్రతిపాదనల్ని సకాలంలో ఈఆర్సీకి సమర్పించకుంటే జరిమానాలు విధిస్తామని ఈఆర్సీ చైర్మెన్‌గారు తెలిపి ఉన్నారు. ఆయా జరిమానాలను విద్యుత్ పంపిణీ సంస్థలకు విధించుండా, ఏఆర్ఆర్‌లు, ఇతర ప్రతిపాదనలను సకాలంలో సమర్పించని అధికారులు, డిస్కంల సీఎమ్‌డీల నుంచి వ్యక్తిగతంగా వసూలు చేసి, ఆ తప్పిదాలను వారి సర్వీసు రికార్డుల్లో నమోదు చేయాలని మనవి. డిస్కంలకు జరిమానాలు విధిస్తే, వాటిని తమ ఆడిట్ రిపోర్టుల్లో చూపి, తిరిగి వినియోగదారుల నుంచే సంస్థలు వసూలు చేసుకుంటాయి. దాని వల్ల నష్టపోయేది

వినియోగదారులే తప్ప, డిస్కంలు కాదు. వినియోగదారులకు ఎలాంటి సంబంధం లేని నిర్వహణ లోపాలకు కూడా వారు ఎందుకు అధిక చార్జీల రూపంలో డబ్బు చెల్లించాలి?

ఈ క్రింది ప్రశ్నలకు పరిగణనలోకి తీసుకొని, డిస్కంల ద్వారా సమాధానాలు రాబట్టి, తుది నిర్ణయం తీసుకోగలరు. ఆ సమాధానాల ప్రతిని నాకు కూడా పంపగలరు.

1. టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థలు 2014 జూన్ నుంచి 2023 నవంబర్ వరకు ప్రయివేటు విద్యుదుత్పత్తి సంస్థలు, పవర్ ఎక్స్ఛేంజ్‌ల నుంచి స్వల్పకాలిక కొనుగోళ్ళ విధానం ద్వారా ఎన్ని మిలియన్ యూనిట్ల విద్యుత్ కొన్నారు? యూనిట్ విద్యుత్ కొనుగోలు గరిష్ట సగటు ధర ఎంతో వెల్లడించాలని విజ్ఞప్తి.

2. 2014 జూన్ నుంచి 2023 నవంబర్ వరకు విద్యుత్ కొనుగోళ్లకు ఉన్న విధివిధానాలు ఏంటి? వాటిలో ఎప్పుడెప్పుడు ఏమేమి సవరణలు చేశారు?

3. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు ప్రయివేటు విద్యుత్ సంస్థల నుంచి స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లు ఎన్ని మిలియన్ యూనిట్లు చేశారు? యూనిట్ విద్యుత్ గరిష్ట సగటు ధర ఎంత?

4. 2023 డిసెంబర్ తర్వాత విద్యుత్ కొనుగోళ్ల విధివిధానాల్లో ఏవైనా మార్పులు చేశారా? చేస్తే అవి ఏంటి? మార్పుల కోసం ఏదైనా కమిటీని నియమించారా? ఆ కమిటీ చేసిన సిఫార్సులు ఏంటి?

5. టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థల్లో 2014 జూన్ నుంచి 2023 నవంబర్ వరకు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా వచ్చిన దరఖాస్తులపై లీగల్ ఒపీనియన్ కోసం ఎంత ఖర్చు చేశారు? దాని వల్ల సంస్థకు చేకూరిన ఆర్థిక ప్రయోజనాలు ఏమిటి?

6. టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థల్లో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్నింటికి సమాధానాలు ఇచ్చారు? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? ఆర్టీఐ దరఖాస్తులపై లీగల్ ఒపీనియన్ కోసం 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారు? దాని వల్ల సంస్థకు చేకూరిన ఆర్థిక ప్రయోజనాలు ఏంటి?

7. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహజ్యోతి పథకం కింద లబ్దిదారులు వినియోగించుకున్న విద్యుత్ వినియోగాన్ని నెలల వారీగా వివరాలు తెలుపగలరు.

8. గృహజ్యోతి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుంచి టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థలకు రావల్సిన బకాయిలు ఎన్ని? ఈ పథకం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం ఎంత సొమ్ము చెల్లించింది? నెలల వారీగా వివరాలు తెలుపగలరు.

9. 2014 జూన్ నుంచి ఇప్పటివరకు టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థల్లో అవినీతి నిరోధకశాఖకు పట్టుబడిన అధికారులు ఎందరు? వారిలో తిరిగి పోస్టింగులు పొందినవారు ఎందరు? ఎంతమంది ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు?

10. 2014 జూన్ నుంచి ఇప్పటివరకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పథకం ద్వారా ఎంత కరెంటును సరఫరా చేస్తున్నారు? సంవత్సరాల వారీగా ఆ వివరాలు ఇవ్వగలరు. ఆ విద్యుత్‌కు సంబంధించి ప్రభుత్వం చెల్లించిన సొమ్ము వివరాలను కూడా సంవత్సరాల వారీగా తెలుపగలరు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌కు సంబంధించి డిస్కంలకు నష్టాలు ఏమైనా వస్తున్నాయా? వస్తే, వాటి వివరాలు ఏంటి?

11. 2014 జూన్ నుంచి ఇప్పటివరకు టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థలు తమ వార్షిక ఆదాయ అవసరాల ప్రతిపాదనల్ని (ఏఆర్ఆర్) తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ)కి ఎప్పుడెప్పుడు సమర్పించాయి? సంవత్సరాల వారీగా ఆ వివరాలు ఇవ్వగలరు.

12. టీజీఎన్పీడీసీఎల్, టీజీఎస్పీడీసీఎల్ సంస్థలు 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు ఏఏ ఆర్థిక సంస్థల నుంచి ఎంత అప్పులు చేశాయి? వాటిని దేనికోసం వినియోగించాయి. వడ్డీ రేట్లు ఎంత? ఆ వివరాలను తెలుపగలరు.

13. గృహజ్యోతి పథకం లబ్దిదారుల్లో ఇండ్ల యజమానులు ఎంతమంది ఉన్నారు? కిరాయి, లీజుదారులు ఎందరు ఉన్నారు?

పై విషయాలపై డిస్కంల వివరణ తీసుకొని, ఏఆర్ఆర్‌లపై మీ తుది నిర్ణయాన్ని ప్రకటించగలరు. డిస్కంలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'ఉదయ్' పథకంలో చేరి, రుణాలన్నింటినీ బదలాయింపు చేసుకున్న తర్వాత కూడా ఆయా సంస్థలకు మళ్లీ అప్పులు ఎందుకు చేయాల్సి వచ్చిందో విద్యుత్ వినియోగదారులకు తెలియాల్సిన అవసరం ఉన్నది. వాటిపై వివరణ ఇప్పించగలరు. విద్యుత్ కొనుగోళ్ల విషయంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాలు లోపభూయిష్టంగా ఉన్నాయని ఇప్పటి ప్రభుత్వం పలు వేదికలపై చెప్పి ఉన్నది. అందువల్ల విద్యుత్ కొనుగోళ్లపై ఇప్పటి ప్రభుత్వ హయాంలో ఎలాంటి చర్యలు చేపట్టారో వివరించగలరు. వాటివల్ల విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరతాయో తెలుపగలరు. దయచేసి నా పిటీషన్‌ను పరిగణనలోకి తీసుకొని, బహిరంగ విచారణలో మాట్లాడే అవకాశం కల్పించగలరని విజ్ఞప్తి.

కృతజ్ఞతలతో...

(ఎస్ఎస్ఆర్ శాస్త్రి
సీనియర్ జర్నలిస్ట్)

నా చిరునామా...

ఎస్ఎస్ఆర్ శాస్త్రి,
సీనియర్ జర్నలిస్ట్,
ప్లాట్ నెంబర్ 21/1, అజామాబాద్,
ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్ - 500020
ఫోన్ నెంబర్ : 9490099086

भारत सरकार

आधार

భారత ప్రభుత్వం
Government of India

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ
Unique Identification Authority of India

రిజిస్ట్రేషన్/ Enrolment No.: 0000/00159/20481

To
శనగల సీతారామాంజనేయ శాస్త్రి
Sanagala Sitaramanjaneya Sastry
S/O SANAGALA VENKATA SATYANARAYANA SASTRY,
5-119,
VIJAYALAKSHMI NAGAR COLONY,
MP PATELGUDA ROAD,
MP PATELGUDA, BONGLOOR GATE,
VTC: Bongloor,
PO: Mangalpalli,
District: K.v. Rangareddy,
State: Telangana,
PIN Code: 501510,
Mobile: 9490099086

Signature Not Verified
Digitally signed by DS UNIQUE IDENTIFICATION AUTHORITY OF INDIA 05
Date: 2024.01.24 09:59:17 GMT+05:30

మీ ఆధార్ సంఖ్య / Your Aadhaar No. :

7747 4748 2072

VID : 9180 9161 7508 5166

నా ఆధార్, నా గుర్తింపు

భారత ప్రభుత్వం
Government of India

ఆధార్

Aadhaar no. issued: 26/02/2011



శనగల సీతారామాంజనేయ శాస్త్రి
Sanagala Sitaramanjaneya Sastry
పుట్టిన తేదీ/DOB: 16/04/1972
పురుషుడు/ MALE

ఆధార్ అనేది గుర్తింపు రుజువు మాత్రమే, పౌరసత్వం లేదా పుట్టిన తేదీ కి కాదు. ఇది ధృవీకరణతో మాత్రమే ఉపయోగించాలి (ఆన్‌లైన్ ప్రమాణీకరణ లేదా QR కోడ్ / ఆఫ్‌లైన్ XML యొక్క స్కానింగ్).

**Aadhaar is proof of identity, not of citizenship or date of birth.** It should be used with verification (online authentication, or scanning of QR code / offline XML).

**7747 4748 2072**

నా ఆధార్, నా గుర్తింపు

Government of India

AADHAAR

## సమాచారము / INFORMATION

- ఆధార్ అనేది గుర్తింపు రుజువు, పౌరసత్వం లేదా పుట్టిన తేదీ కి కాదు. పుట్టిన తేదీ అనేది ఆధార్ నంబర్ హోల్డర్ సమర్పించిన నిబంధనలలో పేర్కొన్న పుట్టిన తేదీ పత్రం యొక్క రుజువు ఆధారం ద్వారా ఇచ్చే సమాచారంపై ఆధారపడి ఉంటుంది.
- ఈ ఆధార్ లేఖను UIDAI నియమించిన ప్రమాణీకరణ ఏజెన్సీ ద్వారా ఆన్‌లైన్ ప్రమాణీకరణ ద్వారా లేదా యాప్ స్టోర్‌లలో అందుబాటులో ఉన్న mAadhaar లేదా ఆధార్ QR స్కానర్ యాప్‌ని ఉపయోగించి లేదా www.uidai.gov.inలో అందుబాటులో ఉన్న సురక్షిత QR కోడ్ రీడర్ యాప్‌ని ఉపయోగించి QR కోడ్ స్కానింగ్ ద్వారా ధృవీకరించాలి.
- ఆధార్ ప్రత్యేకమైనది మరియు సురక్షితమైనది.
- ఆధార్ నమోదు చేసిన తేదీ నుండి ప్రతి 10 సంవత్సరాల తర్వాత గుర్తింపు మరియు చిరునామాకు సంబంధించిన పత్రాలతో ఆధార్ ను నవీకరించాలి.
- వివిధ ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర ప్రయోజనాలు/సేవలను పొందడంలో ఆధార్ మీకు సహాయపడుతుంది.
- మీ మొబైల్ నంబర్ మరియు ఈ-మెయిల్ ఐడీని ఆధార్ లో అప్‌డేట్ చేసుకోండి.
- ఆధార్ సేవలను పొందేందుకు mAadhaar యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి.
- ఆధార్/బయోమెట్రిక్‌లను ఉపయోగించనప్పుడు భద్రతను నిర్ధారించడానికి లాక్/అన్‌లాక్ ఆధార్/బయోమెట్రిక్స్ ఫీచర్‌ని ఉపయోగించండి.
- ఆధార్‌ను కోరే సంస్థలు తప్పనిసరిగా సమ్మతి పొందవలసి ఉంటుంది
- Aadhaar is proof of identity, not of citizenship or date of birth (DOB). DOB is based on information supported by proof of DOB document specified in regulations, submitted by Aadhaar number holder.
- This Aadhaar letter should be verified through either online authentication by UIDAI-appointed authentication agency or QR code scanning using mAadhaar or Aadhaar QR Scanner app available in app stores or using secure QR code reader app available on www.uidai.gov.in.
- Aadhaar is unique and secure.
- Documents to support identity and address should be updated in Aadhaar after every 10 years from date of enrolment for Aadhaar.
- Aadhaar helps you avail of various Government and Non-Government benefits/services.
- Keep your mobile number and email id updated in Aadhaar.
- Download mAadhaar app to avail of Aadhaar services.
- Use the feature of Lock/Unlock Aadhaar/biometrics to ensure security when not using Aadhaar/biometrics.
- Entities seeking Aadhaar are obligated to seek consent.

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ
Unique Identification Authority of India

ఆధార్

Details as on: 24/01/2024

చిరునామా:
స్/ఓ సంగాల వేంకట సత్యనారాయణ సాస్త్రీ, ౫-౧౧౯,
విజయలక్ష్మి నగర్ కాలనీ, ఎంపీ పాటెలూడె రోడ్, ఎంపీ
పాటెల్గూడ, బొంగ్లూర్ గేట్, బొంగ్లూర్, మేంగళపల్లి, కే.వ్.
రంగారెడ్డి,
తెలంగాణ - 501510

Address:
S/O SANAGALA VENKATA
SATYANARAYANA SASTRY, 5-119,
VIJAYALAKSHMI NAGAR COLONY, MP
PATELGUDA ROAD, MP PATELGUDA,
BONGLOOR GATE, Bongloor, PO:
Mangalpalli, DIST: K.v. Rangareddy,

**7747 4748 2072**

VID : 9180 9161 7508 5166

1947 | help@uidai.gov.in | www.uidai.gov.in